ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Dialy Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

టెరిన్, టెరికాట్,
షర్టింగులలో
కొత్త నమూనాలు
ఇప్పుడే వచ్చాయి
తేజూ మిల్స్
టిక్స్‌టైల్ ఎంపోరియం
ఎమ్ జి రోడ్ సికింద్రాబాద్

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్. 74808
SUGUNA
నకిలీలను చూసి మోసపోకండి
ది సన్ యింజనీరింగు కంపెనీ
138 రాష్ట్రపతిరోడ్డు. సికింద్రాబాదు-3

112647

సంపుటి : 12 సంచిక 197 * సికింద్రాబాద్ 20—4—1972 గురువారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

రాష్ట్రంలో అనావృష్టి ప్రాంతాలసహాయకార్యక్రమాలకు అదనపుసహాయం

కేంద్రం 6 కోట్ల 25 లక్షలు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 19

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొనడానికై రాష్ట్రప్రభుత్వానికి అదనంగా 6 కోట 25 లక్షల రూపాయలను ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినది. ఈ మొత్తాన్ని కలుపుకొని కేంద్రం ఇచ్చే సహాయం 25 కోట్లు కాగలదు.

ఢిల్లీ నుండి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి పి వి నరసింహారావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్రంమంజూరుచేసిన ఈ నిధులతో దుర్భిక్ష నివారణ కార్యక్రమాన్ని ప్రస్తుతస్థాయిలోజూన్ ఆఖరువరకు కొనసాగించవచ్చని అప్పటివరకు వర్షాకాలం ప్రారంభమవుతుందని తెలిపారు

రాష్ట్రంలో మంచినీటికొరత నివారణకై భారత ప్రభుత్వం పరో 21 రిగ్‌లను సరఫరా చేయడానికి అంగీకరించినదని. విదేశ మారక దవ్యాన్ని కలుపుకొని వాని విలువ 80లక్షలుంటుందని ముఖ్యమంత్రి తెలియచేశారు ఈ రిగ్‌లతో అన్ని గ్రామాలలో మంచినీటి బావులను త్రవ్వవచ్చని తాగే నీటికొరతను నివారించవచ్చని ఆయన వివరించారు

నదీజలాలపై చర్చలకు పి వి. సంసిద్ధత

హైదరాబాద్, ఏప్రిల్ 19

నదీ జలాల వివాదాన్ని టిబ్యునల్ ప్రమేయం లేకుండా పరిష్కరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుకూలమేనని ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు వెల్లడించారు అన్నారు

ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన వెంటనే విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పరిస్పర సంవాదాలు జరిపి, పరిష్కారం కుదుర్చుకోడానికి అన్ని వైపుల ప్రయత్నాలు చేస్తున్నదని ఆయన అన్నారు ఇది ఫలించనట్లయితే ఈ సమస్యతో సంబంధం ఇతర రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్ కూడా సంతోషిస్తుందని అన్నారు

ఈ వివాదాన్ని సంవాదాల ద్వారా పరిష్కరించుకోవలసిన అవసరాన్ని అన్ని రాష్ట్రాలూ గుర్తించాయి ఇదివరకు ఈ ప్రయత్నాలు జరగలేదు. టిబ్యునల్ ప్రమేయం లేకుండా సంవాదాల ద్వారా ఒప్పందానికి రావడానికి ఏ సూత్రం మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో చర్చలు జరపడానికి తాము సిద్ధమేనని శ్రీ నరసింహారావు అన్నారు

పురుష సంతానానికై ఆవు పాలతో మందు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 19

ఆవుపాలతో తయారుచేసిన న్యగ్రోధ ఔషధం చక్కటి అనుభవాలుగల వేలాది పాలు పువ్వనుక తయారాయి ఉపయోగించడంవల్ల పురుష సంతానం కలుగుతుంది ఈ ఔషధాన్ని ముక్కులో వేస్తారు.

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలోని ఆస్పత్రిలోను ఈ ఔషధాన్ని ప్రయోగించి చూస్తున్నట్లు ఇండియన్ మెడిసిన్ హోమియోపతి డైరెక్టర్ డాక్టర్ శివచంద్ర నేడు తెలియచేశారు. ఈ ఔషధాన్ని గత మూడు నెలలుగా నలుబది మందికి వాడిచూస్తున్నారు సంతానం లేని స్త్రీలకు కూడా ఈ పథకం శీఘ్ర మందులను ఇస్తున్నట్టు ఆయనతెలిపారు. బొంబాయిలో కూడా ఈ ఔషధాన్ని ప్రయోగించి చూస్తున్నారు

ఉపాధికల్పన, శిక్షణ సలహా బోర్డు ఏర్పాటు ప్రతిపాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 19

ఉద్యోగ అవకాశాల కల్పన శిక్షణకార్యక్రమాల సలహాబోర్డును రాష్ట్ర స్థాయిలో ఏర్పరచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది ఈ ప్రతిపాదననుగురించి కార్మిక మంత్రి టి అంజయ్య ఉద్యోగ కల్పన శిక్షణశాఖ డైరెక్టర్ వరసింగరావు ఇతర అధికారులతో చర్చించారు ఈ బోర్డులో నలుగురు లేక ఐదుగురు మంత్రులు పరిశ్రమల యజమానుల ప్రతినిధులు కార్మిక ప్రతినిధులు ఉంటారు. ఒకటిరెండు వారాలలో ఈ బోర్డును ఏర్పాటుచేసే అవకాశం ఉన్నది.

తూర్పుతీరం నుండి గోధుమ ఎగుమతి

విశాఖపట్నం ఏప్రిల్ 19
(యు ఎన్ ఐ)

తూర్పు తీరం నుండి మొదటిసారిగా ఎగుమతి చేస్తున్న గోధుమను మూడు రోజుల క్రితం ఇక్కడి నుండి బంగ్లాదేశ్‌కు పంపారు

వంకాట్ నుండి అందిన నాలుగు వేల టన్నుల గోధుమను కూడా దుర్భావతి అనే ఓడలో బంగ్లాదేశ్‌కు పంపారు

10 వేల టన్నుల పొగాకు ఎగుమతికి కూడా ఆర్డరు లభించాయని. ఆంధ్రప్రదేశ్ నుండి బంగ్లాదేశ్‌కు త్వరలోనే పొగాకు ఎగుమతి చేస్తారని నౌకాదళాధికారుల వల్ల తెలిసింది

తమిళనాడు విధాన పరిషత్తులో డి. ఎం. కె. స్థానాల పెరుగుదల

మద్రాసు ఏప్రిల్ 19 (యు ఎన్ ఐ)

తమిళనాడు విధానపరిషత్తులో డి ఎం. కె బలం 28 నుండి 33కు పెరిగింది విధాన సభకు ద్వైవార్షికఎన్నికల నిన్నజరిగాయి

63 మంది సభ్యులుగల విధాన పరిషత్తులో మిగతాపార్టీలకుగల సీట్ల వివరాలివి: పతివక్షకాంగ్రెస్ 10 స్వతంత్ర 3, యు నైటెడ్‌పార్టీ 2 అధికార కాంగ్రెస్ ఫార్వర్డ్ బ్లాక్. తమిళనాడు గ్రామీణుల పార్టీ సోషలిస్టు పార్టీ. ముస్లిం లీగ్ తమిళ అరసు కళగంలకు ఒక్కొక్క స్థానం, ఇండిపెండెంట్లు 6,

మూడు స్థానాలకు గవర్నర్ నామినేట్ చేస్తారు

బందిపోటు దొంగల సమస్యపై లోక్‌సభ సభ్యుల ఆసక్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్. 19 (పి టి ఐ)

లోక్‌సభలో చంబల్‌లోయ బందిపోటు దొంగల సమస్య ప్రస్తావనకు వచ్చినప్పుడు నేడుపలువురు సభ్యులు ప్రశ్నలు వేయడానికై అవకాశాన్ని సంపాదించడానికి స్పీకర్ దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు

ఆర్ ఎస్ పాండే తాము ఇంతకు క్రితం దోపిడిదొంగల పీడగల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించామని అందువల్ల తమకు ప్రశ్నవేసే అవకాశాన్ని ఇవ్వాలని కోరగా అటల్ బిహారీవాజపేయి తాము తమ సహచరుడు కల్యాణ్ దోపిడిదొంగల సమస్యగల ప్రాంతం నుండే ఎన్నికయినామని అన్నారు

స్పీకర్ థిల్లాన్: ఆప్కా సుధార్ తోహమ్‌కో కర్నావడేగా (మిమ్మలను మేము సంస్కరించవలసి ఉంటుంది అని అన్నారు

కాజపేయి: మేము మీకు ఈవరకే లొంగిపోయాముకదా అని అన్నారు.

రిక్షా లైసెన్సులు తగ్గించరాదని కోర్టు ఆదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 19

జంటనగరాలలో రిక్షాల సంఖ్యను పరిమితంచేసే పోలీస్ కమిషనర్ అధికారం చెల్లదని పెట్టుకున్న పిటిషన్‌ను నేడు హైకోర్టుధర్మాసనం జస్టిస్ అల్లాడి కుప్పుస్వామి విచారణకు స్వీకరించారు క్రితం సంవత్సరం వలెనే ఈ ఏడుకూడా అన్ని సైకిల్ రిక్షాలకు లైసెన్సులను జారీ చేయవలసిందిగా పోలీస్ కమిషనర్‌ను హైకోర్టు ఆదేశించినది.

హైదరాబాద్ టాక్సి సైకిల్‌రిక్షా యజమానుల సంఘం కార్యదర్శి అక్బర్‌అలీ ఈ రిట్ దరఖాస్తును పెట్టుకున్నారు

1966 సంవత్సరపు హైదరాబాద్ పబ్లిక్ వాహనాల చట్టం నిబంధనలనుఅనుసరించి నగరంలో వాహనాల గరిష్ఠ సంఖ్యను పోలీస్ కమిషనర్ నిర్ణయించవచ్చును

గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మునిసిపల్‌కార్పొరేషన్ సిఫారసుపై నగరంలో టాక్సి సైకిల్‌రిక్షాల గరిష్ఠ సంఖ్యను పెంచినది ఈ సంవత్సరం వరకు పోలీస్ కమిషనర్ రిక్షాలకు లైసెన్సులు ఇచ్చే సంఖ్యను తగ్గించారు

ప్రత్యేకదూతల స్థాయిచర్చలు 25న పాకిస్తాన్‌లో ఏర్పాటు

బంగ్లాదేశ్ నాయకులతో దార్ చర్చల అనంతరం ప్రకటన

ఢాకా, ఏప్రిల్ 19 (ఇ ఎన్.ఎ)

భారత-పాకిస్తానమధ్య ప్రత్యేక దూతల స్థాయిలో చర్చలు ఈనెల 25న జరుగగల పని బంగ్లాదేశ్ విదేశాంగశాఖ కార్యదర్శి ఎస్ ఎ. కరీమ్ దేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు

పాక్ యుద్ధఖైదీల మార్పిడితో సహా అన్ని సమస్యలు చర్చకువస్తాయి చర్చలు రావల్పిండిలో జరుగుతాయి.

విదేశాంగ మంత్రిత్వశాఖ విభాగపరిశీలన సంఘం అధ్యక్షుడు శ్రీ డి పి ధార్ నేడిక్కడ ప్రధాని షేఖ్ ముజీబుర్‌రహమాన్ విదేశాంగమంత్రి అబుల్ సమద్‌ఆజాద్‌తో సహా బంగ్లాదేశ్‌నాయకులతో సమాలోచనలు జరిపారు

చర్చల వివరాలు తెలియలేదు కాని "నిర్మాణాత్మకమైన" "ప్రయోజనకర" చర్చలు జరిగాయని మాత్రం బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి [illegible] ప్రతినిధి చెప్పారు

భారత-పాకిస్తాన్ మధ్య జరుగనున్న చర్చల సందర్భంగా భారత - బంగ్లాదేశ్‌లకు పరస్పర సంబంధాలుకల సమస్యలగురించి శ్రీ ధార్ ప్రధాని షేఖ్ ముజీబుర్ రహ్మాన్‌తో చర్చించారని బంగ్లాదేశ్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎస్ ఎ కరీమ్ తెలిపారు.

చర్చలలో ఎచ్చే సమస్యలపై షేఖ్‌మారదర్శకత్వాన్ని శ్రీ ధార్ కోరారని ఆయన అన్నారు

చర్చలలో బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ అబుల్ సమద్, భారత హైకమిషనర్ శ్రీ సుబిమల్ దత్తా, భారత హైకమిషన్ కార్యాలయ మంత్రి శ్రీ జె ఎన్. దీక్షిత్ కూడా పాల్గొన్నారు సుమారు 90 నిముషాలపాటు చర్చలు జరిగాయి

భారత ఉపఖండంలో సుస్థిరశాంతికోసం పాకిస్తాన్‌తో ముఖాముఖి చర్చలు జరుపవలసిన అవసరాన్ని గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వ్యక్తపరచిన అభిప్రాయాలను శ్రీ ధార్ చర్చలలో వివరించారు.

శ్రీధార్‌కాని, షేఖ్‌కాని పాక్ యుద్ధఖైదీల విషయం, యుద్ధ ఖైదీల విచారణ విషయం ఎలాగలని ప్రశ్నించగా ఉభయపక్షాలూ ఇదివరకు అంగీకరించిన విధానంలో ఇప్పుడు కొత్తగా వచ్చిన మార్పేమీ లేదని భారత రాయబార కార్యాలయ మంత్రి శ్రీ దీక్షిత్ అన్నారు.

జమ్మూ కాశ్మీర్ విషయంలో చర్చించే అధికారం పాకిస్తానకు లేదని శ్రీ డి పి ధార్ స్పష్టపరచారు.

కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని ఆయన పునరుద్ఘాటించారు

పాకిస్తాన్ కమజలో ఉన్న జమ్మూ కాశ్మీర్ భాగం పునరాక్రమణ చర్చలో ప్రధాన సమస్య కాగలదని ఆయన అన్నారు.

రావల్పిండిలో జరుగనున్న భారత-పాక్ చర్చలలో శ్రీ డి పి ధార్ ప్రత్యేక దూతగా వాలోనగలరని భారత ప్రతినిధి ధువపరచారు

శ్రీ ధార్ నేడు ఉదయం ఇక్కడికి వచ్చారు లేపు ఢిల్లీకి బయలుదేరివెళ్లారు

ప్రధాని షేఖ్‌ముజీబుర్ రహ్మాన్ అధికార నివాస గృహం "గణభవన్"లో చర్చలు పూర్తికాగానే స్విస్ రాయబారి ఒడర్ రిస్సే ప్రధానిని కలుసుకొన్నారు ఉభయుల మధ్య జరిగిన చర్చల వివరాలు తెలియలేదు.

శ్రీధర్ చర్చల అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భారత-పాకిస్తాన్ మధ్య ద్వైపక్ష చర్చలు జరుగవలసిన సమస్యలు చాలా ఉన్నాయన్నారు

"కొన్ని సమస్యలపై త్రైపాక్షిక చర్చలు"

అయితే భారత - పాకిస్తానతోపాటు బంగ్లాదేశ్‌కూడా కూర్చొని త్రైపాక్షిక చర్చలు జరుపవలసిన ప్రత్యేకసమస్యలు కొన్ని ఉన్నాయని శ్రీ ధార్ అన్నారు.

భారత బంగ్లాదేశ్‌లమధ్య అభిప్రాయ భేదాలు పన కలేదని. ఉభయదేశాలమధ్య గల సమస్యల పరిష్కారానికి ఉపఖండం శాంతి వ్యాపం గురించిన సమస్యలపైకూడా సంపూర్ణ ఏకాభిప్రాయం ఉందని ఆయన స్పష్టపరచారు

రావల్పిండి చర్చలు ప్రధాని ఇందిరాగాంధీ ప్రెసిడెంట్ భుట్టో మధ్య శిఖరాగ్ర చర్చలకు మార్గంసుగమంచేసాయి. పాకిస్తాన్ చర్చలకు శ్రీధార్ ప్రధాని ప్రత్యేక దూతగా వెళుతున్నారు

పగలు వాలుతూ రాత్రిళ్ళు లేస్తున్న 'వింత' ఈతచెట్టు

[illegible]
కొత్తగూడెం ఏప్రిల్ 19

తోపకల సమీపంలోని దబ్బాకుపల్లి గ్రామంలో గత పదిరోజులనుండి ఒక ఈతచెట్టు దినమంతా భూమిపై వాలిపోయి యుండి రాత్రిళ్ళు 12 గంటల ప్రాంతాలు తిరిగి యథాస్థితిగా నిల్చొనుచున్న వింత సంఘటన ప్రజల నాశ్చర్య చకితులగా చేసింది

కొంతమంది ఉత్సాహంగల యువకులు బరువుగల బండరాళ్ళను రాళ్ళను తీసుకువచ్చి ఈతచెట్టు చివరలకు కట్టగా రాళ్ళతో సహా చెట్టు పైకి యథాప్రకారంగానే లేచిందని గ్రామస్థులు చెప్పారు చెట్టు లేవకుండా కొంతమంది కిరణాలు అడ్డుపెట్టినాకి ఈ అడ్డంకులేని ఆ చెట్టుపైన పనిచేయడం లేదని వారన్నారు

నగరంలో ఉష్ణాంశ

హైదరాబాద్ ఏప్రిల్ 19	
గరిష్ఠ ఉష్ణోగ్రత:	37 సెం డి
కనిష్ఠ ఉష్ణోగ్రత:	25 సెం డి

సంజీవయ్యకు కేంద్ర మంత్రివర్గంలోస్థానం లభించే సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 19 (పి.టి.ఐ)

జూన్ నెలలో జరిగే ఎఐసిసి సమావేశంలో శ్రీ డి సంజీవయ్య స్థానంలో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకొంటుంది శ్రీ సంజీవయ్యను కేంద్ర మంత్రివర్గాన్ని మార్చినప్పుడు మంత్రిగా నియమించే సూచన ఉన్నాయి.

ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్‌దయాళ్ శర్మను కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకొంటారు

"అపోలో-16" చంద్రమండల ఆకర్షణ పరిధిలో ప్రవేశం

హ్యూస్టన్, ఏప్రిల్ 19
(ఎపి రాయిటర్)

[illegible] యం భారత కాలమానం ప్రకారం 10.48 గంటలకు చంద్రమండల ఆకర్షణ పరిధిలో ప్రవేశించి వేగాన్నిపుంజుకొంటూ ముందుకు సాగిపోతున్నది

అపోలో యాత్రికులు చంద్రునికి దగ్గరపడుతున్నకొంది ఫోటోలు తీసూ భూమికి పంపారం చేస్తున్నారు

సూర్యుడు అత్యంత ప్రకాశవంతంగా ఉండి కన్నులు చూడటానికి సాధ్యంకావడం లేదనీ, ఐనప్పటికి వైజ్ఞానిక అవసరాలకు ఫోటోలు తీసే విధులను పూర్తిచేసామని అపోలో యాత్రికుడు మాటర్లీ తెలియజేసారు

జీవిత భీమాసంస్థ ఉద్యోగుల సమ్మె

భావనగర్ ఏప్రిల్ 19 యు ఎన్ ఐ)

మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలలోని సుమారు 12 వేల మంది జీవిత భీమాసంస్థ ఉద్యోగులు బోనస్ హెచ్చింపు కోసం ఈనెల 26న ఒకరోజు సమ్మె చేసారు

పార్టీలో ఐక్యత చెక్కు చెదరలేదని ముఖ్యమంత్రివిశ్వాసం

సానుకూలమైన చర్యలను అధిష్ఠానవర్గం తీసుకోగలదని ఢిల్లీనుండి రాగానే ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 19

"రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఐక్యతత్వాన్ని కాపాడటానికి అత్యంత సానుకూలమైన చర్యను అధిష్ఠానవర్గం తీసుకోగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు అన్నారు

రాజ్యసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ఒకరు ఓడిపోయినప్పటికీ, పరోక్షంగా 14 మంది అగ్రశ్రేణి నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేసినప్పటికి "రాష్ట్రంలో పార్టీ చెక్కు చెదరకుండా ఉన్నదని సభ్యులు విధేయత కూడా చెక్కుచెదరకుండా ఉన్నదని" శ్రీ నరసింహారావు అన్నారు

వారం రోజులపాటు ఢిల్లీలో గడిపి ముఖ్యమంత్రి నేడు తిరిగి వచ్చారు. ఆయనను కలుసుకున్న పత్రికా విలేకరులు అడ్‌హాక్ కాంగ్రెస్‌కమిటి ఉపాధ్యక్షుడు శ్రీ విజయభాస్కరరెడ్డితో సహా 14మంది సభ్యులను అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ సస్పెండ్ చేయడాన్నిగురించి ప్రశ్నించారు. ఈ వివాదంలో శ్రీ ఇస్మాయిల్ ముందు మీతో సంప్రదించినారా అన్న ప్రశ్నకు శ్రీ నరసింహారావు సమాధానం ఇవ్వలేదు. ఈ వ్యవహారమంతా అధిష్ఠానవరం పరిశీలనలో ఉన్నదనీ పార్టీలో ఐకమత్యాన్ని కాపాడడానికి అత్యంత సానుకూలమైన చర్య వారు తీసుకోగలరనడం కాకేమాతం అనుమానం కాదని మాతం అన్నారు

విలేకరులు పదేపదే ప్రశ్నించగా ఆయన ఇందులో నేను సంతోషించేదీ విచారించేదేమీ లేదు అని అన్నారు ముఖ్యమంత్రిని సంప్రదించకుండానే 14మందిపై చర్య తీసుకున్నట్లు శ్రీ ఇస్మాయిల్ స్వయంగా చెప్పారనీ, అది నిజమా అని ప్రశ్నించగా శ్రీ నరసింహారావు నేను దువరచనను ఖండించను అని అన్నారు. ఆయనే అ విధంగాఅన్నారంటే మీరలాగేఅనుకోవచ్చు నన్నారు రాజ్యసభఎన్నికలలో పత్యర్థులకు సభ్యులు వోటువేయడాన్ని గురించి తాము దర్యాపేదీ జరపలేదని అన్నారు కేంద్ర ఎన్నికల సంఘం ఐదుగురు అభ్యర్థిత్వాలని ఆమోదించగా ముఖ్యమంత్రి అరవ అభ్యర్థిని పతిపాదించారన్న ఆరోపణను ఆయన ఖండించారు పార్టీ సభ్యులందరు వోటును ఐదుగురికి వేసిన విధానాని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు

శ్రీ ఇస్మాయిల్ ఒక పరాసికి చెందిన వారిపై చర్య తీసుకున్నారన్న ఆరోపణ గురించి పేర్కొనగా ఆయనకు అందిన సమాచారాన్ని బట్టి ఆయన చర్యతీసుకున్నారని అన్నారు

ఈ వివాదమంతా చూసుంటే కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో అంతా దోపులే తప్ప సత్పురుషులెవ్వరూలేరనే అనిపిస్తున్నదని అనగా 168 మంది (పార్టీ అభ్యర్థులకు వోటుచేసినవారు) సత్పురుషులు ఉన్నారని అన్నారు

ఈ గొడవంతా జరిగినప్పటికి పార్టీలో ఐక్యతకుకాని, విధేయతకుకాని ఎటువంటి బాటల్లేదని ఆయన వాదించారు

దేశీయ వైద్యవిధానాల అభివృద్ధికి రాష్ట్రంలో 166 కోట్లు ఖర్చుకాగల బృహత్ పథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 19

రాష్ట్రప్రభుత్వ దేశీయవైద్యశాఖ ఐదు భారతీయ వైద్య విధానాల అభివృద్ధికి ఒక సమగ్ర పథకాన్ని నిదం చేసినది.

ఇండియన్ మెడిసిన్ హోమియోపతి డైరెక్టర్ బి శివచంద్ర నేడు పత్రికా ప్రతినిధులకు ఈ పథకాన్ని గురించి వివరించారు 166 కోట్ల వ్యయ తో రానున్న 20 సంవత్సరాలలో ఈ పథకాన్ని అమలుజరుపవలసి ఉంటుంది. దేశీయవైద్య విధానాలయిన ఆయుర్వేదం హోమియోపతి, యూనాని ప్రకృతి, యోగ చికిత్స వైద్యులనదన్నును ఈ నెల 23 న నగరంలో ఏర్పాటు చేస్తున్నారు

రెండు రోజులపాటు జరిగే ఈసదస్సు రాష్ట్ర ముఖ్య మంత్రి పి. వి నరసింహారావు ప్రారంభోత్సవం చేసారు. పై ఐదు దేశీయ వైద్య విధానాల అభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలను ఈసదస్సు చర్చించుతుంది

ఈ ఐదువైద్య విధానాలను బోధించడం పరిశోధనలు జరుపడం, ఔషధాలను ఉత్పత్తి చేయడం, ఓషధులను పెంచడం అన్నవి లో ఈ వైద్యాలకు సంబంధించిన సౌకర్యాలను కలిగించ దానికి సంబంధించిన కార్యక్రమాలు సమగ్ర పథకంలో ఉన్నాయి

ఈ పథకం కింద పలు తాలూకా గ్రామ సాయిలలో ఆస్పత్రులను ఏర్పరచడమే కాక నగరంలోని ఆయుర్వేద యూనాని ఆస్పత్రులలో ఒక్కొక్క దానిలో పడకల సంఖ్యను ఐదు వందలకు పెంచుతారు సికింద్రాబాద్‌లో ఆయుర్వేదయూనాని హోమియోపతి ఆస్పత్రులను ఒక్కొక్క దానిలో 250 పడకలతో ఏర్పాటు చేస్తారు

ఐ.ఎ.ఎఫ్. విమానం కూలి పైలట్ మృతి

పూనా ఏప్రిల్ 19 (పి టి ఐ)

ఐ ఎ ఎఫ్‌కుచెందిన మిగ్-21 విమానం ఇక్కడికి80కిలోమీటర్లదూరంలోగల నారాయణగావ సమీపంలో నేడు మధ్యాహ్నం కూలిపోగా పైలట్ మరణించాడు.

రెండురోజుల్లో పత్తి ప్రొక్యూర్‌మెంట్ ధరల ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 19 (పి టి ఐ; యు ఎన్ ఐ)

ప్రస్తుతకి పొక్యూర్‌మెంట్ ధరలు నిర్ణయించాలని ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ పి షిండే నేడు లోక్‌సభలో పకటించారు ఈ ధరలను ఒకటి రెండు రోజులలో ప్రకటిస్తారు

వ్యవసాయ మంత్రిత్వశాఖ పద్దులపై చర్చ సందర్భంలో శ్రీ షిండే ఈవివరం చెప్పారు ఈ నిర్ణయం విప్లవాత్మకమైనదని ఆయన వ్యాఖ్యానించారు

ప్రతి పండించే రైతులకు తమ పంటకు తగిన గిట్టుబాటు ధర లభించడానికి పత్తి వ్యవహారాల కార్పొరేషన్ పెద్ద యెత్తున పత్తి కొనుగోలు ప్రారంభించిందని ఆయన తెలియజేసారు. దేశంలో కొన్ని

మన దేశంలో మొదటి ఉపగ్రహం 1974లో ప్రయోగానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ ఏప్రిల్ 19 (పి టి ఐ)

భారతదేశం తమ మొట మొదటి ఉపగ్రహాన్ని 1974లో వయోగిస్తుంది ఉపగ్రహ ప్రయోగానికి ఉపయోగించే రాకెట్‌ను మన దేశంలోనే తయారు చేస్తున్నారు

లోక్ సభలో శ్రీ బాయిలర్ రాని అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పై సమాచారం తెలిపారు.

పంచాంగం

గురువారం, ఏప్రిల్ 20

స్వస్తి శ్రీ శాంధ్రమాన పరీభావి నామ సంవత్సర అధిక వైశాఖ శుక్ల నవమి ఉదయం గం. 6-28 నిం॥ వరకు తదుపరి అష్టమి పునర్వసుఉదయం గం 11-21 నిం॥ వరకు తర్వాత పుష్యమి వర్జ్యం సాయంత్రం గం. 7-39 నిం॥ నుండి గం 9-17 నిం॥ వరకు

ఉదయము ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు, స్పెక్యులేషన్‌కు క్రీడారంగ సంబంధ విషయములకు, గృహ వనతియందు మార్పులకు, వ్యాపార సంబంధ విషయములకు శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు, గృహములు భూములు కొనుగోలు చేయుటకు, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు స్పెక్యులేషన్‌కు బహిరంగ సభలకు శుభముకాదు

వ్యాపారరంగం:- వెండిబంగారములు, నూనెలు షేరు యథాతథముగా నుండును నూనెలు నూనెగింజలు ధర హెచ్చును వెతి, జనవరి ధర తగ్గును

ఆంధ్రభూమి

గురువారం, 20 ఏప్రిల్ 1972

రాష్ట్రంలో సమస్యలు: పార్టీవి, ప్రజలవి

ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావుగారు సన్న బుధవారం

హైదరాబాద్‌లోనూ, ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటి ప్రెసిడెంటు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌గారు క్రిందటి సోమవారం సామర్లకోటలోనూ ఒకే విషయాన్ని ప్రస్తావిస్తూ, వెలువరించిన అభిప్రాయాలను జోడించి పరిశీలిస్తే, రెండింటికీ స్రుతికి లియలేదని స్పష్టమవుతున్నది:- పరస్పరం భిన్నభావాలు ప్రకటించారనడం కుదరదు:- ఏకీభావం మాత్రం కనబడదు:- స్వరాలు వేర్వేరు:- అంతవరకూ భాయం

అధికారపార్టీలో యిటీవల ఉద్భవించిన కలతల గురించే ఉభయులూ మాటాడారు:- విలేకరులు ప్రశ్నలడిగితే, ముఖ్యమంత్రి గారు జవాబులిచ్చారు:- ఇస్మాయిల్‌గారు ఒక సమావేశంలో మాటాడుతూ, పార్టీ-లుకలుకలకు తనంతటతానే భాష్యంచెప్పారు:- ముఖ్యమంత్రిగారు మృదువుగా నాజూకుగా మాటాడి, విలేకరుల సూటిప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకండా దాటవేశారు:- వీలైనంతవరకూ దాపరికం అవసరమనుకున్నారు ముఖ్యమంత్రి:- ఇస్మాయిల్‌గారు సాధ్యమైనంత ఘాటుగా ప్రసంగించి, యింత వరకూ ఎవరికీ [పార్టీ ముఖ్యులను మినహాయిస్తే] తెలియని రహస్యాలను బయటపెడుతున్నట్లు ప్రజలు భావించాలనే ధోరణి అవలంబించారు:- పార్టీలో ఉంటూ, ఒక ముఠావారు ఏవేవో కుట్రలు పన్నినటు తీవ్రమైన ఆరోపణలు చేశారు:- వార్తాసంస్థ అందించిన వృత్తాంతం ప్రకారం చూస్తే, ఇస్మాయిల్‌గారి ధోరణి కొంచెం కటువుగా ఉంది:- ప్రత్యర్థుల గురించి అంత పరుషంగా మాటాడవలసిన అగత్యం నిజానికిలేదు:- అడ్-హాక్ ప్రెసిడెంటుగారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తానొక్కరే ఏకచ్ఛత్రాధిపత్యం వహిస్తున్నట్లు ధ్వనించారు.

ఇటీవలి కొందరు పార్టీ ప్రముఖులను "సస్పెండు" చెయ్యడానికి కారణాలేమిటి:- ఇస్మాయిల్‌గారు యిలా వివరించారు:- రాష్ట్రంలో ఇదివరకు అధికారంలో ఉన్నవారు రహస్యంగా పన్నుతున్న కుట్ర బయటపడిందట:- కుట్ర భగ్నం చేయడానికి సస్పెన్షన్ చర్యలు అవసరమైనాయట:- ప్రధాని శ్రీమతి గాంధీగారు ప్రవేశపెడుతున్న అభ్యుదయ విధానాలు అమలు జరక్కుండా మాడాలని "కుట్రదారులు" సంకల్పించారు:- పేదరికాన్నీ, నిరుద్యోగాన్నీ, నిర్మూలించడానికి శ్రీమతి గాంధీ ప్రయత్నాలను పమ్ము చెయ్యాలని ప్రగతి నిరోధకులు నిశ్చయించారట:- కడచిన విధాన సభ జనరల్ ఎన్నికలలో, కాంగ్రెస్‌లోని ఒక ముఠా అభ్యుదయ వ్యతిరేకులు 175 ఇండిపెండెంట్ అభ్యర్థులను పోటిదేయించి, కోటిన్నర రూపాయిలు ఖర్చుపెట్టారట:- ఐతే, సాంఘిక న్యాయం కోసం అలమటిస్తున్న వోటర్లు ప్రగతి శత్రువులను ఓడించారట:- ఇవన్నీ ఇస్మాయిల్‌గారి సుభాషితాలు

వోటరు ప్రగతి శత్రువులను ఓడిస్తే, రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించినదెవరు?

"లోగుట్టు పెరుమాళ్ళకెరుక"- అన్నట్లు అది పార్టీలో అంత రంగికులకు మాత్రమే తెలుసును.

సస్పెండ్ ఐన ప్రముఖులు ఊరికే అదేపనిగా సణగడంలేదని ప్రశ్నించారు శ్రీ ఇస్మాయిల్:- వారందరూ తమ రజువర్తనను సరాసరి ఢిల్లీ అగ్రనాయకత్వానికి నిరూపించవచ్చునుకదా—అన్నారు:- సస్పెండ్ ఐన నాయకులు ప్రస్తుతం ఆ పనిమీదే ఉన్నారు:- వాళ్ళకు ఇస్మాయిల్‌గారి "ఉచిత-సలహా" అక్కర్లేదు:- అడ్-హాక్ అధినేత ఇంకోమాట అన్నారు:- "శ్రీ నరసింహారావు గారిని ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించడం వాళ్ళ శక్యం కాదు:"- ఆ గొడవ ఎందుకొచ్చింది?- అసలు విషయం మాటాడి ఊరుకోవడం బాగుంటుందిగాని, వాచలత దేనికి?

ఇస్మాయిల్‌గారి ధోరణి నూతనపాలకవర్గం, మంత్రిమండలి అభిమానులకు సైతం చికాకు కలిగిస్తున్నది- నిగ్రహంలేని దురుసు ప్రసంగాలను సహృదయులెవరూ ఆమోదించలేరు:- వాదనాబలానికి బదులు దర్పాన్ని ప్రదర్శిస్తే, సానుభూతిపరులు కూడా దూరమవుతారని ఇస్మాయిల్‌గారు త్వరలో గ్రహించడం మంచిది.

ఇంతకూ, శ్రీ ఇస్మాయిల్‌గారు శ్రీ నరసింహారావుగారి నాయకత్వాన్ని నిజంగా బలపరుస్తున్నారా, లేక శల్యసారథ్యానికి ఉవ్విళ్ళూరుతున్నారా? వ్యవహారం అయోమయంగా ఉంది:- నరసింహారావు గారి ముఖ్యమంత్రి పదవికి ఇస్మాయిల్‌గారా సంరక్షకులు?- రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి బాహుళ్యంగా నాయకత్వం వహించవలసింది ముఖ్యమంత్రి:- పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్టీ ప్రెసిడెంటుకంటె ప్రభుత్వాధినేత కీలకభూమిక నిర్వహిస్తారు:- అన్ని దేశాలలోనూ అదే సంప్రదాయాన్ని పాటిస్తారు.

పద్నాలుగురు ప్రముఖులను అడ్-హాక్ ప్రెసిడెంటుగారు సస్పెండ్ చేశారు:- సరే, చర్య తీసుకోవడానికి ముందు ముఖ్యమంత్రిగారిని సంప్రదించారా?- లేదనిఇస్మాయిల్‌గారేసెలవిచ్చారు:- ఎందుకు సంప్రదించలేదు?- అనంతరం వచ్చే పరిణామాలను భరించవలసింది ముఖ్యమంత్రిగారుకాని, అడ్-హాక్ ప్రెసిడెంటు గారుకాదు:- ఢిల్లీ నాయకత్వాన్ని సంప్రదించినమీదటనే చర్య తీసుకున్నట్లు ఇస్మాయిల్‌గారు అవకాశమున్నదా:- పరిస్థితిని ఏ రూపంలో వివరించారు?- అదీ ముఖ్యం:- సస్పెన్షన్ తతంగం ముఖ్యమంత్రికి తెలియకుండా జరిగిందా తెలిసి జరిగిందా?- ఆ విషయం అడక్కండా ఢిల్లీ నాయకులు పెర్మిషన్ యిచ్చేశారా?- ఇసే వాళ్ళకూడా పొరపాటు చేశారు.

హైదరాబాదులో నిన్న విలేకరుల గోష్ఠిలో ముఖ్యమంత్రిగారు ప్రశ్నలను నేర్పుగా దాటవేశారు:- ముందుగా తనను సంప్రదించలేదని శ్రీ ఇస్మాయిల్ చేసిన ప్రకటనను విశదీకరించవలసినదని అడిగితే ముఖ్యమంత్రిగారు, "నేను ఔననను, కాదనను.. ఆయన [ఇస్మాయిల్] అలా ప్రకటించియుంటే, అడిగినవారికే మీరు తీసుకొండి"- అన్నారు ముఖ్యమంత్రి:- సమాధానంలో సుఖం లేదు:- అదోలా ధ్వనించింది:- పైగా "క్రమశిక్షణ్ణభర్య నన్ను సంతోషపర్చిందా, బాధించినదా, అనే ప్రశ్నకు ఆస్కారం లేదు- ఇదేమైనా వివాహమా?"- అన్నారు.

ముఖ్యమంత్రిగారిని ప్రశ్నల వర్షంతో చికాకు పెట్టడం భావ్యం కాదు:- మొత్తం వ్యవహారాన్ని కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమగ్రంగా పరిశీలిస్తున్నదనీ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఐకమత్యాన్ని సంరక్షించడంలో అగ్రనాయకులు కృతకృత్యులవుతారనే విశ్వాసం తనకు పూర్తిగా ఉన్నదనీ, ముఖ్యమంత్రిగారు అన్నారు:- బాగున్నది:- తక్కినవి మనం ఊహించుకోవచ్చును

నేటి తరుణంలో పరస్పర అభియోగాలు దండుగ- ఇస్మాయిల్‌గారు మాత్రం సందర్భంలేని అంశాలను ప్రస్తావించి లేనిపోని వివాదాలు తెచ్చిపెడుతున్నారు.- శ్రీమతి గాంధీగారి పేరు చెప్పి, అభ్యుదయ విధానాలను ప్రస్తావించి ఎవరిని భయపెడుతున్నటు?- ఎవర్ని ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నారు?- "కుట్రల" సంగతి ప్రజలకు తెలియదు:- ఇస్మాయిల్‌గారు అభ్యుదయం- పేదరికం నిర్మూలన నిరుద్యోగ సమస్య పరిష్కారం- అంటూ ఏవేవో నినాదాలు వల్లిస్తున్నారుగాని, కొత్త ప్రభుత్వాన్ని చూసి ప్రజలెవరూ పరవశించడంలేదని అడ్‌హాక్ ప్రెసిడెంట్‌గారికి వినయపూర్వకమైన మనవి.- ప్రభుత్వానికి యింతవరకూ పొల్చుకోదగిన ఒక స్పుటస్వరూపమే రాలేదని ప్రజలు భావిస్తున్నమాట పరమ యథార్థం:- ఇంకా కొంతకాలం నిరీక్షించాలని ఇస్మాయిల్‌గారనవచ్చును:- ఐతే, అభ్యుదయ ప్రస్తావన అప్రస్తుత ప్రసంగమవుతుంది:- ప్రజలదృష్టి నాకర్షించే జనావళిని ఉత్తేజపరిచే, కార్యక్రమం ఒక్కటైనా ప్రభుత్వం యింతవరకూ ప్రకటించలేదు- "తీర్థాల వెంబడి తిరుగుట కొన్నాళ్ళు,- జన్నంపు దీక్షల కొన్నినాళ్లే"- అన్నట్టుగా వ్యవహారం తయారైంది:- కథా ప్రారంభం ఎప్పుడు?

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లోనే ప్రజల మనస్సులపైన, హృదయంపైన, స్పుటమైన ముద్ర వెయ్యగలగాలి- మొదట్లోనే మందగొడిగా కనిపిస్తే, ఆ తరవాత ఏమీ సాధించలేదు

నిజం చేదుగా ఉంటుంది:- ఐనప్పటికీ పాలకులు సహృదయతతో స్వీకరించాలి:- నిరంతరం చెక్క భజన చేసేవారు మాత్రమే మిత్రులని భావించడం పాలకులకె నష్టదాయకం:- పార్టీలో ముఠాలూ, కలహాలూ, సర్వదా ఉండనే ఉంటాయి:- ఎవరు అధికారంలో ఉన్నా అవి తప్పవు.- ఐతే, జనసామాన్యాన్ని ఒక్కుమ్మడిగా మేల్కొలిపి, ఉత్తేజపర్చే కార్యక్రమాలు అమలు జరుగుతున్ననాడు, అధికారంలో ఉన్నవారి ప్రత్యర్థుల విమర్శలను ప్రజలు పట్టించుకోరు:- ముఠా కలహాలొక్కటే ఏకైక కార్యక్రమంగా పరిణమిస్తే ప్రజలు విసుగెత్తి, పోనీ, రమ సమస్యలు మరుగున పడ్డాయి కనుక. పార్టీ తగాయిదాలనే తమ సమస్యలుగా చేసుకుంటే బాగుంటుందనుకుంటారు:- ప్రదేశ్ కాంగ్రెస్‌కు కొత్త నాయకత్వం ఎంత త్వరగా వస్తే అంతమంచిది:- ఇస్మాయిల్‌గారు పార్టీలో రభస ఎక్కువ చేస్తున్నారు:- శ్రీమతి గాంధీగారి పేరు పదే పదే జపించి లాభంలేదు:- శ్రీమతి గాంధీగారు రాష్ట్ర ముఖ్యమంత్రి కారు:- దేశానికి ప్రధాని ఆమె:- ముఖ్యమంత్రిగారు ప్రదేశ్ కాంగ్రెస్‌ను అదుపులోపెట్టి, వెంటనే ప్రజల సమస్యల పరిష్కారానికి భారీయెత్తున ప్రయత్నించాలి.

గృహనిర్మాణపథకాలపై పెట్టుబడి పెట్టాలని సంపన్నులకు సలహా

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 19

గృహ నిర్మాణ కార్యక్రమాలపై సంపన్నులు పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ ఎల్ లక్ష్మణదాస్ సూచించారు. తద్వారా నిరుద్యోగ సమస్య తీరడమే కాకుండా సామాన్యులకు గృహ వసతి సదుపాయాలు కల్పించినట్టు అగుతుందని ఇదివల బెక్కలిలో ఏర్పాటైన సభలో మాట్లాడుతూ ఆయన అన్నారు

మురికివాడల నిర్మూలన పథకం కింద ప్రభుత్వం తక్కువ వ్యయ-తోరణాన, అగ్నిప్రమాదానికి గురికానటువంటి ఇళ్ళ నిర్మాణానికై కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు

డిప్టికి తోగారావు అధ్యక్షత సహించారు విధానసభ సభ్యులు శ్రీయుతులు ఎస్ లక్ష్మీనాథం కె నరసయ్యతదితరులు ప్రసంగించారు

శ్రీ వి ఎం రెడ్డి వందన సమర్పణ చేశారు

అంతకుముందు జాలారా రైతుసంఘం వర్తకసంఘం ఉపాధ్యాయసంఘం గ్రామ పంచాయతీ తదితరుల మంత్రికి మెమొరాండాలు సమర్పించారు

విజయనగరం తాలూకాలో రెండు అగ్నిప్రమాదాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 19 (యు ఎన్ ఐ)

విజయనగరం తాలూకా మజ్జిపాలెం పంచాయితీలో ఇదివలి జరిగిన అగ్నిప్రమాదాలలో రెండువందల ఇండ్లు కాలిపోయాయి రాష్ట్రప్రభుత్వం అగ్నిమాపక బాధితులకై 9260రూపాయలనుమంజూరు చేసింది. బాధితులకు వస్త్రాలు ఇవ్వడానికై వెయ్యి రూపాయలను స్పెషల్ గ్రాంటుగా మంజూరు చేసినది

ఏతత్ రేస్‌కోర్సులో సైనిక హెడ్‌క్వార్టర్స్ నిర్మాణం తగదు

రక్షణ మంత్రికి స్పోర్ట్స్ కౌన్సిల్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఏప్రిల్ 19

సికింద్రాబాదులోని పాత రేస్‌కోర్సు మైదానంలో సైనికాధికారులు డివిజనల్ హెడ్‌క్వార్టర్స్ నిర్మించ నిర్ణయించినందువల్ల ఏర్పడిన సమస్యను పరిష్కరించగలనని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ జగజీవన రామ్ హామీ ఇచ్చారని ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఎ రామచంద్రారెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు

నిన్న ఢిల్లీలో తానూ ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు రక్షణ మంత్రిని కలుసుకున్నప్పుడు ఆయన ఈ విషయంలో హామీ ఇచ్చారని శ్రీ రెడ్డి చెప్పారు

సికింద్రాబాదులో స్థలాభావం కారణంగా పాత రేస్‌కోర్సు మైదానంలో హెడ్‌క్వార్టర్స్ నిర్మించకోవలసిన అనివార్య పరిస్థితి ఏర్పడినట్టు రక్షణమంత్రి స్వయం చేసినటు కూడా ఆయన తెలిపారు

సికింద్రాబాదులో కాస్త ఊపిరిపీల్చుకోవడానికి మిగిలివున్నస్థలం పాతరేస్‌కోర్సు మైదానమే కాబట్టి ఆ స్థలం కీడా కార్యక్రమాలకోసం పదలివెడితే కంటోన్మెంటుకు ఆనుకొని ఉన్న అంతస్థలాని తాను సమకూర గలనని ముఖ్యమంత్రి రక్షణ మంత్రికి చెప్పారు

పాత రేస్‌కోర్సు మైదానాన్ని క్రీడా సంస్థలకు అప్పగిసేదానిని అభ్యంతరం లేదు కాని మైదానాలేం దగ్గర అభివృద్ధిపరచగలమని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు

అటు పెన్షనర్ల సంక్షేమ వ్యవహారాల శాఖ మంత్రి గారాన్ పోలీసు కమిషనర్ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ లతో మాటాడుతూ సికాదికారుల ముందట రేస్‌కోర్సు మైదానాన్ని కేంద్ర కేంద్రంగా అభివృద్ధి పరుస్తామని చెప్పారని తర్వాత అభిప్రాయం మార్చుకున్నారని చెప్పారు

కంటోన్మెంటు బోర్డు వద్దకు సివిలియన్ పాత్రకి కంటోన్మెంటు పాత్రకి మధ్య కొంతస్థలం ఉన్నదాని రేస్‌కోర్సు మైదానంలో డివిజనల్ హెడ్‌క్వార్టర్స్ నిర్మాణం కంటోన్మెంట్ చట్టాన్ని ఉల్లంఘించినటు కాగలదని ఆయన అన్నారు

సికింద్రాబాదులో స్థలాభావం కారణంగా పాత రేస్‌కోర్సు మైదానంలో డివిజనల్ హెడ్‌క్వార్టర్స్ నిర్మించడానికి సలహా ఉన్నదని వారు తెలియజేసారు ఆ స్థలంలో నిర్మాణానికి పూనుకొని రేస్‌కోర్సు మైదానాన్ని అలాగే కొనసాగనివలె వేయవలసిందిగా వారు కోరారు

రాష్ట్ర క్రీడా వ్యవహారాల మంత్రి శ్రీ ఎం ఆర్ శ్యామరావుకూడా త్వరలో ఢిల్లీ వెళ్లి రక్షణ మంత్రికి పరిస్థితి వివరించి ప్రత్యామ్నాయ ప్రణాళికల ప్రజల అభిప్రాయాల్ని తెలియజేస్తారు

స్టేషన్ మాస్టర్లకు ప్రమోషన్లలో ఏకీకృత పద్ధతి ప్రతిపాదన

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (యు ఎన్ ఐ)

సీనియర్ స్టేషన్ మాస్టర్ అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లకు ప్రమోషను ఇవ్వడానికి ఏకీకృత పద్ధతిని రూపొందించే విషయం రైల్వే యాజమాన్యం ప్రభుత్వం సంప్రతించుతున్నదని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుసున్నది

ప్రస్తుతపు స్కేళ్ళలో గరిష్ట వేతనాన్ని పొందుతున్నవారికి తగు సహాయాన్నిచ్చి సమస్యను కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది

స్టేషను మాస్టర్లు అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ సంఘం కొంతకాలంక్రితం తమ సమస్యను గురించమని తమ వేతనపు స్కేళ్ళను పునర్వ్యవస్థీకరించవలసినదని రైల్వే యాజమాన్యాన్ని కోరినది ఈ స్టేళ్లలో ప్రమోషన్లను ఇంక్రిమెంట్లను ఇచ్చే పద్ధతిని ఏకీకృతం వ్యవస్థీకరించమని కూడా ఈ సంఘం రైల్వే యాజమాన్యాన్ని కోరినది

వేతన సంఘాన్ని ఏర్పరచే విషయమై నేషనల్ లేబర్ కమిషన్ సిఫారసును ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించే అవకాశం ఉంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకై వేతన సంఘాన్ని ఏర్పరచినప్పుడు స్టేషన్ మాస్టర్ల వేతనాలను సవరించేవిషయం కూడా అది పరిశీలించుతుంది

స్టేషన్ మాస్టర్లు అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల సంఘం కేవలం ఒక వర్గానికి మాత్రమే సాతినిధ్యం వహించేది కావున దానిని గురించే ప్రశ్న లేదని అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నాయి

స్టేషన్ మాస్టర్ అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లకు ప్రమోషను ఇవ్వడానికి సంబంధించి తగు నిబంధనలు మొదటి నుండి ఉండనే ఉన్నాయి ఐతే ఈ నిబంధనలలో ఒకమండలానికి మరొకమండలానికి కొన్ని తేడాలున్నాయి. రైల్వే వ్యవస్థ అవసరాల స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్టేషన్ మాస్టర్లకు పైపదవులలోకి ప్రమోషను ఇస్తూనే ఉన్నారు. స్టేషన్ మాస్టర్ వేతనాల సవరింపును గురించి మూడవ వేతన సంఘానికి తెలుపవలసిందని దాని సిఫారసులు అందవలసి ఉన్నదని ప్రస్తుతపు స్కేళ్ళలో గరిష్ట వేతనాన్ని పొందుతున్నవారికితాత్కాలికంగా ఇంక్రిమెంటు ఇచ్చారని ఈ అభిజ్ఞ వర్గాలు సూచించాయి.

విశాఖ రోడ్ల నిర్మాణం పని ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 19

విశాఖ టౌన్‌ప్లానింగ్ ట్రస్టు ఐదు లక్షల రూపాయల వ్యయంతో దేవిడిన కొత్త రోడ్డును రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎల్ లక్ష్మణదాసు ఇటీవల ఇక్కడ ప్రారంభోత్సవం చేసారు

వచ్చే సంవత్సరాలకాలంలో విశాఖపట్నం అంతర్జాతీయ ప్రాముఖ్యతను సంతరించుకునే నగరంగా అభివృద్ధి చెందగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. విశాఖ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇతోధిక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు

హౌసింగ్ బోర్డు అధ్యక్షుడు శ్రీ కేపు మాధవరావు అధ్యక్షత వహించారు

శ్రీ జి. రంగారెడ్డి అంతకు ముందు మంత్రికి స్వాగతం చెప్పారు

శ్రీ జి. వి. రమణ వందన సమర్పణ చేశారు.

రేపు మలక్‌పేట ప్రాంతంలో నీటి సరఫరా నిలుపుదల

హైదరాబాద్ ఏప్రిల్ 19

మలక్‌పేటలోని అమ్మగూడ రిజర్వాయర్‌కు మరమ్మతులు జరుగుతున్నందున ఈనెల 21వ తేదీ ఉదయం 8 గంటల నుండి 22వ తేదీ ఉదయం 8 గంటల వరకు ఈ తేదీ ప్రాంతాలలో నీటి సరఫరా జరుగదని హైదరాబాద్ వాటర్ వర్క్స్ 1వ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నేడొక పత్రికా ప్రకటనలో తెలిపారు

కొత్త మలక్‌పేట పాత మలక్‌పేట రిసర్వాయర్ నల్లగొండ క్రాస్ రోడ్స్ వద్ద గుడిమల్కాపూర్ నగర్ సంతోషి నగర్ సైదాబాద్ సైదాబాద్ కాలనీ కుర్మగూడ రావుని నాగి అలీబేగ్ మలక్‌పేట అంబేద్కర్ కాలనీ మలక్‌పేట మున్సిపల్ కాలనీ దిల్‌సుఖ్ నగర్, గడ్డి అన్నారం మూసారాంబాగ్ సలీంనగర్ మలక్‌పేట ఆంధ్రా బ్యాంక్ కాలనీ, సైదాబాద్ ఎల్ ఐ సి కాలనీ గడిచౌలి యాకుత్‌పురాలో కొంత భాగం, తిగుళగూడ గడ్డిచౌలి మలక్‌పేట కాలాదేరా కాలనీ, పటేల్‌గూడ ప్రతాప్ బాస్ బజార్, పటేల్‌గూడ, పెద్ద పటేల్‌గూడ జైలు, మాదన్న పేటలో కొంత భాగం సైదాబాద్ భోలిమాల్ సుబ్రహ్మణ్య నగర్ కాలనీ, మొగల్ పురా

ముఖ్యమంత్రికి, రవాణా మంత్రికి హయాత్‌నగర్ టీచర్ల సన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 19

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ కె వెంకటరెడ్డికి హయాత్‌నగర్ మండలానికి రాష్ట్ర ఉపాధ్యాయుల ఘనసన్మానం జరుపుతున్నది

ఎమ్మెల్యే మండల అధ్యక్షుడు శ్రీ పి సుదర్శన్ అధ్యక్షత వహించగా హైదరాబాదు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ యాలోజీరెడ్డి శ్రీ పి వి రామలింగం ఎం ఎల్ సి ఉపాధ్యాయ నాయకులు శ్రీ రామబ్రహ్మం, కె గోపాలరావు అతిథులుగా పాల్గొంటారు

ఇండియన్ నేపాల్ మధ్య దృఢతరమైన స్నేహ సంబంధాలు

భారత నాయకులతో చర్చలపై బిస్తా ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 19 (పి టి ఐ)

ఇండియా నేపాల్ దేశాలమధ్య సంబంధాలు ఇంకా దృఢతరమవుతాయని నేపాల్ ప్రధాని శ్రీ కిరి నిధిబిస్తా నేడిక్కడ పత్రికాగోష్ఠిలో అన్నారు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతోనూ విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌తోనూ ఇతరులతోనూ జరిపిన చర్చల ఫలితాన్ని వివరిస్తూ శ్రీ బిస్తా పలువిధంగా అన్నారు

ఉభయదేశాల మధ్య సంబంధాలను పటిష్టం చేసుకోవడానికి నిరంతర కృషి జరగాలని ఆయన అన్నారు.

శ్రీ బిస్తాకు నిన్న సాయంత్రం ధర్మశాలలో ఎర్రకోటవద్ద పౌరసన్మానం జరిగింది

అగ్నిప్రమాదంలో పల్లెటూరుళ్ళు మృతి: 22 ఇళ్లు దగ్ధం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, ఏప్రిల్ 19

రుద్రూర్‌లోని ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంలో గత సోమవారంనాడు సంభవించిన అగ్నిప్రమాదంలో తలి కూతుళ్ళు మరణించారు కాలిన గాయాలతో బాధపడిన ఇక్కడి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చిన 24 గంటలలోగానే వారిద్దరూ మరణించారు

ఈ ప్రమాదంలో వ్యవసాయ క్షేత్రం సిబ్బంది నివసిస్తున్న 22 ఇళ్ళతోనవాటిలోని సామాన్లు పశువులు కాలిపోయి సుమారు పదిలక్షల రూపాయలు విలువచేసే ఆస్తి నష్టం సంభవించినది

రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టరు రుద్రూర్‌లోని సందర్శించి అగ్ని ప్రమాదానికి కారణాల గురించి దర్యాప్తు చేశారు

కాలిపోయిన గృహాల పునర్నిర్మాణానికై వ్యవసాయ విశ్వవిద్యాలయం కొంత సొమ్మును మంజూరు చేసినటు తెలుస్తున్నది

వియత్నాంపై పైశాచిక దాడులను ఆపాలని నిక్సన్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్ ఏప్రిల్ 19 (పి టి ఐ)

ఉత్తర వియత్నామ్‌పై పైశాచికమైన దాడులను విరమించి వెంటనే అమెరికన్ సేనలను వియత్నామ్ భూభాగంనుండి ఉపసంహరించాలని భారత వియత్నామ్ స్నేహ సమితి రాష్ట్రశాఖ నేడు ప్రెసిడెంట్ నిక్సన్‌కు విజ్ఞప్తిచేసినది

వియత్నామ్ ప్రజలు పోరాడుతున్న వీరోచిత పోరాటానికి అన్నివిధాల ఆదరదండిలను సమకూర్చాలని ప్రధాని ఇందిరాగాంధికి ఏకీకరణలోనే ప్రజా స్వామ్య శాంతి ప్రియశక్తులకు విజ్ఞప్తిచేసినా భారత వియత్నామ్ స్నేహసమితి రాష్ట్రశాఖ మరో తీర్మానాన్ని ఆమోదించింది

రాష్ట్రశాఖ సమావేశానికి మాజీమంత్రి శ్రీ కె. వి నారాయణరెడ్డి అధ్యక్షతవహించారు

దేశంలో అమెరికా సంస్థల చర్యలపై దర్యాప్తునకై విజ్ఞప్తి

కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలిలో తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (యు ఎన్ ఐ)

మనదేశంలోని అమెరికా సంస్థల గూఢచారి విధానాల చర్యలపై సమగ్రంగా దర్యాప్తు జరపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ నిన్న కోరినది

ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో అమెరికా జోక్యం గురించి మధ్య ప్రదేశ్‌నుండి వచ్చిన వార్తల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తూ నిన్న ఇక్కడ ముగిసిన పార్టీ జాతీయ మండలి సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

దేశంలోని కోటిమందికి జీవనోపాధి కల్పించే చేనేత పరిశ్రమలో సంక్షోభం పట్ల కూడా పార్టీ ఆందోళన వ్యక్తం చేసినది.

గత సంవత్సరపు తుపాను వరదలవల్ల ఒరిస్సాలోని బాలసోర్, కటక్ ఢంకానాల్ మయూర్‌భంజ్ జిల్లాలలో నెలకొన్న కాటక పరిస్థితుల పట్ల కూడా కమ్యూనిస్టుపార్టీ ఆందోళన చెందినది

1948 నాటి కాశ్మీర్ కాల్పుల విరమణ రేఖను అంతర్జాతీయ సరిహద్దుగా గుర్తించడానికి వీలుగా అవసరమైన మార్పులు చేయాలని పార్టీ జాతీయ మండలి ఆమోదించిన రాజకీయ తీర్మానంలో నూచించారు

రేపు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రికి సన్మానం

సికింద్రాబాద్ ఏప్రిల్ 19

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ నెల 21 వ తేదీ సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావుకు సన్మానం జరుగుతుందనీ, దాదాపు 500 సంస్థల వారు ముఖ్యమంత్రికి పూలమాలలు సమర్పిస్తారనీ, ఈకార్యక్రమంలో సికింద్రాబాద్ నగర పౌరులు అధిక సంఖ్యలో పాల్గొనాలనీ కాసాన సత్యనారాయణ శ్రీ నాగం కృష్ణారావు ఎలిజా ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

చీటుపల్లి, చౌడువాడ అగ్నిబాధితులకు ఆర్థిక సహాయం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 19

చోడవరం తాలూకా, చీటుపల్లి చౌడువాడ గ్రామాల అగ్నిబాధితులకు 4276 రూపాయలు, 475 రూపాయలను జిల్లా కలెక్టరు మంజూరు చేసారు ఈ గ్రామాలలో గతవారం సంభవించిన అగ్నిప్రమాదంలో 600 ఇళ్లు దగ్ధమైనాయి.

అదే తాలూకాలోని అంకుపాలెం గ్రామం అగ్నిబాధితులకు 1760 రూపాయలు మంజూరు చేశారు.

క్రీడా భూమి

నెహ్రూ ట్రాఫీ ఫుట్‌బాల్ పోటీల్లో జలంధర్ జట్టు సెమిఫైనల్స్ చేరిక

కొచ్చిన్, ఏప్రిల్ 19 (పి టి ఐ)

నెహ్రూ ట్రాఫీ ఫుట్‌బాల్ పోటీల రెండవ క్వార్టర్ ఫైనల్లో జలంధర్ లీడర్స్ క్లబ్ జ

శాంతి మండలంగా హిందూమహాసముద్ర పరిగణనకు విముఖత

సమితి సభ్యత్వ చేశాల వైఖరిపై ఆస్ట్రేలియా ప్రధాని వివరణ

కాన్బెరా ఏప్రిల్ 19 (రాయిటర్)

హిందూ మహాసముద్రాన్ని శాంతిమండలంగా పరిగణించాలనే ప్రతిపాదనలో ఇక ఇక్కడ రాజ్యాల మీదుగా నెగిగేవాని ఆస్ట్రేలియా ప్రధాని విలియమ్ మక్‌మహాన్ సంశయం ప్రకటించారు

శ్రీలంక ప్రధాని సిరిమావో బండారనాయకె చేసిన ప్రతిపాదనపట్ల వలసమితి సభ్యత్వదేశాలు తమ అనుమతి ప్రకటించాయని నిన్న ఆస్ట్రేలియా ప్రతినిధులు సభలో మాట్లాడుతూ ఆయన చెప్పారు

వియత్నాంలో అమెరికా దాడుల నిలుపుదలకు ప్రముఖుల విజ్ఞప్తి

ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంముందు ప్రదర్శనలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 19 (పిటిఐ)

వియత్నాంలో బాంబుల దాడిని వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన దాదాపు రెండు వేల మంది నిన్న ఇక్కడ రాయబార కార్యాలయంముందు ప్రదర్శనలు జరిపారు

ఉభయ పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులతోనహా ప్రదర్శకులు గంటసేపు అమెరికా వ్యతిరేక నినాదాలు చేసారు

పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు కర్యాసింగ్, మనూభాయిషా, అమృత్ నహాలు సయ్యద్ అలీ ఇంతజల్‌గువ శశిభూషణ్‌తోనహా ఉభయ పార్టీలకు చెందిన ప్రముఖులు దీనిలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమ్యూనిస్టుపార్టీలు, శాంతిని కోరే పార్లమెంటు సభ్యుల సంఘం, అఖిల భారత శాంతిమండలి ఆఫ్రికా, ఆసియా సంఘీభావసంస్థ, కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యాన ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

పారిస్ శాంతి ఒప్పందాన్ని అమెరికా భగ్నం చేయరాదని వారు ప్రెసిడెంట్ నిక్సన్‌కు రాసిన మెమొరాండంలో కోరారు

దక్షిణ వియత్నాం విప్లవ వర్తమానం సూచించిన సూత్రాల శాంతి ప్రతిపాదనను మన్నించి దానిని అమలు పరచాలని వారు అమెరికాను కోరారు.

వియత్నాంలో అమెరికా దుర్మార్గక్రమణ నిరోధనను, పరపంచ మానవాళి ఖండించిన దని ఈ దురాక్రమణను నిరోధించ జేయడంలో ప్రెసిడెంట్ నిక్సన్ ప్రముఖ ప్రభావహీనుడనైమెమొరాండంలో పేర్కొన్నారు

చెకోస్లవేకియాలో ఆధునిక భారతీయ చిత్రకళా ప్రదర్శన

న్యూఢిల్లీ ఏప్రిల్ 19

భారత చెకోస్లవేకియాదేశాల సాంస్కృతిక వినిమయ కార్యక్రమం కింద చెకోస్లవేకియా రాజధాని ప్రేగ్‌లో ఇటీవల ఆధునిక భారతీయ చిత్రకళా ప్రదర్శన ప్రారంభమైంది భారతరాయబారి శ్రీ దేశాయ్, శ్రీమతి దేశాయ్, చెకోస్లవేకియా విదేశాంగశాఖ ఉపమంత్రి డాక్టర్ రోహల్‌ఇర్కిచ్ స్థానిక ఉన్నత ప్రభుత్వాధికారులు, పత్రికలు, రేడియో, టెలివిజన్ వ్యవసాయశాఖకు ప్రతినిధుల సమక్షంలో చెకోస్లవేకియా ప్రభుత్వ సాంస్కృతికశాఖ ఉపమంత్రి శ్రీ జోసెఫ్‌స్వగేరా ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు అమెరికా, రష్యా దేశాల రాయబారులతోనహా అనేక దేశాల రాయబారులు దౌత్య ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

ఈ ప్రదర్శన ప్రారంభోత్సవానికి ముందు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో భారత చిత్రకళా విమర్శకులు శ్రీ ఎస్ ఎ కృష్ణన్ ఈ ప్రదర్శనలో పెట్టిన చిత్రాలను చెయ్యడంలో వివిధ చిత్రకారులు అవలంబించిన పద్ధతుల గురించి పత్రికల వారికి వివరించారు

ఉత్తర ప్రదేశ్, బీహార్ ముఖ్యమంత్రులతో కె. ఎల్. రావు చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

భారత ప్రభుత్వ నీటి పారుదల, విద్యుత్ శక్తిశాఖ మంత్రి డాక్టర్ కె ఎల్ రావు రెండు ప్రధానమైన అంతర్రాష్ట్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి ఉత్పాదన పథకాల విషయమై ఉత్తర ప్రదేశ్, బీహారు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరిపారు

వీటిలో ఒకటి బెల్వా నదిపై ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మింప తలపెట్టిన రామ్‌గంగా ప్రాజెక్టు ఇందు మూలంగా మధ్య ప్రదేశ్‌కుకూడా ప్రయోజనం కలుగుతుంది

వీటిలో రెండవది మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము సోన్ నదిపై నిర్మించే ఒక సాగర్ ప్రాజెక్టు ప్రయోజనాత్మకమైన, నిర్మాణాత్మకమైన దృక్పథంతో చర్చలు కొనసాగాయని కేంద్ర మంత్రి కె ఎల్ రావు అన్నారు. అయన త్వరలోనే మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రితో కూడా చర్చలు జరుపుతారు.

భరణాల రద్దుకు పాక్ ప్రభుత్వ నిర్ణయం

కరాచీ ఏప్రిల్ 19 (ఎ ఫ్ పి)

నవాబులు, సంస్థానాధీశుల భరణాలను ఎత్తివేయాలనూ రద్దుచేయనూ పాకిస్తాన్ మంత్రివర్గం నిన్న నిర్ణయించుకొన్నది

అయితే కేంద్ర కరువుభత్యం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించినది దీనికారణమాత్రం వివరించలేదు

ప్రజల ఉత్సవం అధికారి మొత్తంలో చెల్లించవలసివున్న భరణాలను తక్షణ అధికారం లోకి వచ్చేటట్లు రద్దుచేసారు అయితే సంస్థానాధీశుల పిల్లలను పురస్కరించుకని ఆ తరువాత ఆ నిర్ణయం మార్చుకున్నారు

ఇప్పుడు పక్షి మంత్రివర్గం ఆ నిర్ణయం గైకొన్నది

మహాదేవపురం ఉపాధ్యాయ సంఘం

కరీంనగర్ ఏప్రిల్ 19

కరీంనగర్ జిల్లా మహాదేవపురం సమితి కార్యదర్శి ఉపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది ప్రతినిధులు శ్రీ వెంకటరెడ్డి శ్రీమంగయ్య అధ్యక్షతన జరిగింది ఈ సంవత్సరపు 1972వ సంవత్సర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: శ్రీ డి సోమయ్య (రామకృష్ణపూర్) ఉపాధ్యక్షుడు: శ్రీ బి వెంకటరెడ్డి (గంగారం) కార్యదర్శి: శ్రీ టి వెంకటేశ్వరస్వామి (మహాదేవపురం). సహాయకార్యదర్శి: శ్రీ వి. మారిత (చిట్టకాని). ఆర్థిక కార్యదర్శి శ్రీ కె సంపత్ రావు (నూరారం)

ఆర్థిక సభ్యులు: శ్రీ జి సత్యనారాయణ (నూరారం); శ్రీ బి లక్ష్మారెడ్డి (మహాదేవపురం).

సికిందరాబాద్‌లో రేషన్‌కార్డుల పంపిణీపై మంత్రి తనిఖీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఏప్రిల్ 19

రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి శ్రీ పలా సుబ్బారాయుడు, సికిందరాబాద్ మహబూబ్‌కాలేజి పైస్కూలు ఆవరణలో తాత్కాలికంగా పనిచేస్తున్న డివ్యూటి తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించారు రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు

దీనిలో ఆరు విభాగాలను ఏర్పాటు చేసారు సికిందరాబాద్ పౌరకమిటీసభ్యులు వివిధ బస్తీలలో రేషన్‌కార్డులపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈనెల 24 వరకు రేషన్ కార్డులకోసం దరఖాస్తులు పెట్టుకోవచ్చునని మంత్రి చెప్పారు

హైదరాబాద్‌జిల్లా కలెక్టరు శ్రీ లక్ష్మారెడ్డి ప్రత్యేక డివ్యూటి కలెక్టర్ పౌరసరఫరాలు) శ్రీనివాసుద్దీన్ మంత్రి వెంట ఉన్నారు

రేషన్ దుకాణాలకై డౌటన్‌బజార్ ప్రజల విజ్ఞప్తి

తమబస్తీలలో రేషన్ దుకాణాలను తెరవాలనికోరుతూ సికిందరాబాద్ కంటోన్మెంటులోర్డు సభ్యులఇండ్లమందు డౌటన్ బజార్ చింతలబజార్ ప్రజలు పదర్శనలు జరిపినట్లు బోర్డుసభ్యులు సంయుక్తంగా విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు

బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ బి ఎస్ వెంకటస్వామి, సభ్యులు శ్రీయుతులు జె ఎస్ వీరయ్య నవాబ్‌మహమూద్ ఖాన్ ప్రకటనపై సంతకాలు చేసారు

పోర్చుగీస్ దాడులవల్ల రక్షణకై సమితికి టాంజానియా విజ్ఞప్తి

దారుస్సలామ్ ఏప్రిల్ 19 (ఎ ఎఫ్ పి)

మొజాంబిక్ నుండి పోర్చుగీస్ సేనలు గతవారం దాడి జరిపిన దృష్ట్యా ఐక్యరాజ్యసమితి "రక్షణ" ను అధికారికంగా కోరగలమని టాంజానియా విదేశాంగశాఖ ప్రతినిధి మొన్న ఇక్కడదెప్పారు

టాంజానియ దక్షిణ ప్రాంత సరిహద్దులలో సైన్యానికి సంబంధించిన కేంద్రాలపై గత శుక్ర శనివారాలలో పోర్చుగీస్ విమానాలు దాడి జరిపాయని ప్రధాని కబాజా తెలిపారు విమాన విధ్వంసక శతఘ్నులు దళంవారు విమానాలను కూల్చివేసినట్లు కూడా ఆయన చెప్పారు

ఇటీవలి కొన్నివారాలలో టాంజానియా గ్రామాలపై కూడా పోర్చుగీస్ సేనలు దాడులు జరిపాయని ఆయన చెప్పారు

విమానం మళ్ళింపునకు విఫల యత్నం

చికాగో ఏప్రిల్ 19 (రాయిటర్)

డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాన్ని పారిపోవడానికి ఇటలీతరఫున మళ్ళించి 5 లక్షల డాలర్ల పరిహారం కోరిన వ్యక్తిని ఎఫ్ బి ఐ అధికారులు అరెస్టుచేసారు

తుర్కకి చెందిన విలియమ్ హెర్బర్ట్ గీన్ ఇతడు ఒక పిల్మ్ ఎడిటర్ ప్రస్తుతము నిరుద్యోగిగా ఉన్నాడు.

చికాగో విమానాశ్రయంలో విమానంలోని 85 మంది ప్రయాణీకులు దిగడానికి అంగీకరించిన తరువాత అధికారులు అతనిని పట్టుకున్నారు.

గురువార్ మండల్ ఆధ్వర్యాన నగరంలో సంగీత కార్యక్రమం

హైదరాబాద్ ఏప్రిల్ 19

శిక్షాత్మక్ అవార్డు స్కాలర్‌కారం సంగీత గురువార్ మండల్ ఆధ్వర్యాన ఈనెల 28 నుండి 30వరకు రవీంద్రభారతిలో జరగనున్న సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు

ఈ నెల 28న రాత్రి 8 గంటలకు పాండవీయం సంగీత కార్యక్రమంలో కుమారి విజయలక్ష్మి (గాత్ర సంగీతం) శ్రీ వజ్రేందర్ అకేల్ (గాత్ర సంగీతం) ఆగస్టబాబు శ్రీ శంకర్ (సితార్ వాయిద్యం) శ్రీమతి సీతకోడికల్ భజన్) శ్రీ చంద్రశేఖరస్వామి (గాత్ర సంగీతం పాల్గొంటారు ఆ మరుసటిరోజు ఉదయం 9 గంటలకు పాండవీయం కార్యక్రమంలో శ్రీ రమేష్ హైదరాబాద్‌కర్ (గాత్రం) కుమారి కె సంధ్యాదేవి (గాత్రం) వాసుదేవరావు హార్మోనియం, పాండురంగ పరాటి (సితార్) కుమారి విస్సే (గాత్రం) సాయంత్రం 6-30 గంటలకు పాండవీయం కార్యక్రమంలో శ్రీ గోవిందరావ్ (గాత్రం) శ్రీ ఐ రామాచారి (వేణువు) శ్రీమతి మీరాబాయి పాన్ (గాత్రం) శ్రీ ఎస్. బి దేశ్‌పాండే (గాత్రం) షేక్ దావూద్ (తబలా) శ్రీ సి పాండ్ కీమశంకరరావు గాత్రంలో సహ శ్రీయుతులు అంబాప్రసాద్ హనుమంతరావ్ కులకర్ణి యు గోవిందరావు హార్మోనియం) బి లక్ష్మయ్య భాగవతులు పాల్గొంటారు

పసిఫిక్‌లో ఐదు అమెరికన్ యుద్ధ నౌకల దగ్గం

45 విమానాలను కూల్చివేసినట్టు హానోయ్ ప్రకటన

హాంకాంగ్ ఏప్రిల్ 19 (రాయిటర్)

ఉత్తర వియత్నామ్ బలాలు జరిపిన దాడులలో ఐదు అమెరికన్ యుద్ధ నౌకలు దగ్ధమైనట్టు హానోయ్ రేడియో తెలిపినది

పైపాంగ్‌లోని సైనికులూ ప్రజలూ కలసి గత ఆదివారంనాడు దాడి జరిపి ఒక యుద్ధ నౌకను దగ్ధంచేసారు. తూర్పుమహా సముద్రంలో మొన్న ఒక యుద్ధ నౌకను, మరో చోట మూడు నౌకలనూ దగ్ధం చేశారని హానోయ్ రేడియో తెలిపినది

గత ఆదివారంనాడు పైపాంగ్‌పై జరిగిన దాడివల 47 మంది మృతి చెందారనీ, 101 మంది గాయపడ్డారనీ అమెరికన్ యుద్ధ నేరాల విచారణ కమిషన్ తెలిపినట్టు ఎ ఎఫ్.పి. విలేకరి జాసన్నారు

ఈనెల 6వ తేదీనుండి మొత్తం 45 అమెరికన్ యుద్ధ విమానాలను కూల్చివేసినట్టు ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

చర్చలకు లియార్డ్ నిరాకరణ

జనీవ్గన్: దక్షిణవియత్నామ్‌పై దాడి ఇకా కొనసాగుతున్నదనీ అటువంటి సమయంలో ఉత్తరవియత్నామ్‌తో చర్చలు జరపడమంటే అంతకంటె బాధ్యతారహితమైన పని మరొకటి ఉండదనీ అమెరికా రక్షణమంత్రి లియార్ నిన్న చెప్పారు.

ఒప్పందాలన్నిటినీ ఉత్తర వియత్నామ్ పరుత్వమే ఉల్లంఘించినట్టు కూడా ఆయన ఆరోపించారు.

నిరసన ప్రదర్శనలు

న్యూయార్క్: ఉత్తర వియత్నామ్‌పై తిరిగి బాంబులవరం కురిపించడంవల్ల నిరసనగా ఒక వెల్లువవలె అమెరికాలో వలు చోట్ల విద్యార్థుల ప్రదర్శనలు జరిగాయి

బ్రిటిష్ సైనికులు చంపిన ఐరిష్ కమాండర్ మకన్‌కుఅంత్యక్రియలు

బెల్‌ఫాస్ట్, ఏప్రిల్ 19 (ఎ పి)

బ్రిటిష్ సైనికులు చంపివేసిన ఐరిష్‌రిపబ్లిక్ సైన్యానికి చెందిన కమాండర్ జోసెఫ్ మకన్‌కు నిన్న అంత్యక్రియలు జరిగాయి ఈ అంత్యక్రియల సందర్భంగా జరిగిన ఊరేగింపులో సుమారు 10 వేల మంది పాల్గొన్నారు

మకన్ ఐరిష్ రిపబ్లిక్ సైన్యంలోని ఫస్ట్‌బెల్‌ఫాస్ట్ బ్రిగేడ్ కమాండర్ ఐరిష్ రిపబ్లిక్ సైన్యం ప్రస్తుతం నిషేధంలో ఉన్నది

బ్రిటిష్ పారాటూ 9వరు గత శనివారంనాడు మకన్‌ను కాల్చివేసిన దరిమిలా ఐరిష్ రిపబ్లిక్ సైన్యానికి బ్రిటిష్ సైనికులకు జరిగిన సంఘర్షణలలో నలుగురు మృతి చెందారు 20 మంది గాయపడినారు

ఐరిష్ రిపబ్లిక్ సైన్యం ప్రధానాధికారి కర్నల్ గోల్డింగ్‌తో సహా అనేక మంది ముఖ్యులు నిన్నటి ఊరేగింపులో పాల్గొన్నారు కాని బ్రిటిష్ సైనికులు వారి అరెస్టుకు యత్నించలేదు

బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా ఐరిష్ రిపబ్లిక్ సైన్యం తన పోరాటాన్ని సాగినుందనీ గోల్డింగ్ శపథం చేశారు

అంత్యక్రియల తరువాత యువకులు బ్రిటిష్ సైనికులపై రాళ్ళు రువ్వారు

రాజ్యసభ ఉపాధ్యక్ష పదవికి ఎన్నికపట్ల సోషలిస్టుపార్టి వైఖరిపై మురహరి విస్మయం

హైదరాబాద్ ఏప్రిల్ 19 (పిటిఐ)

సోషలిస్టుపార్టీలో జరగుతున్న అసహ్యకరమైన వివాదంలోనికి తనను రాజ్యసభ ఉపాధ్యక్షపదవిని ఉద్దేశించడం కు రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ గౌడ్ మురహరి విస్మయం వ్యక్తం చేసారు

రాజ్యసభ ఉపాధ్యక్షపదవికి ఎన్నిక సందర్భంలో సోషలిస్టుపార్టీ ఆ అయిదుమంది తనను సంప్రదించి సంతకాలు తీసుకుని పంపించినట్టు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు

రాజ్యసభ ఉపాధ్యక్షుడిగా లోక్‌సభ సభ్యుడైన స్పీకర్ పదవికి పోటీపడే అభ్యర్థి ఎన్నిక కావాలనే సదుద్దేశంతో ఎన్నికైన సోషలిస్టుపార్టీ ఎం.పి. గివంగా నిరయిగాన అభ్యర్థిని కాంగ్రెస్ అమోదించిన దువల ఆ ఎన్నికను తప్పక ఎట్ ఉపహతిందగాను అపేక్షించగు ఉన్నదని ఆయన అన్నారు

"తాను కాంగ్రెస్‌పార్టీ సమ్మతిని పొందడంవల్ల తమకు ఆగ్రహంగా ఉన్నదని పార్టీ నాయకత్వం ప్రకటించినదని ఆయన తలిచు ఉన్నారు

అయితే అధికారపక్షం అంగీకరించనిదే ఏ ప్రతిపక్షపార్టీ అభ్యర్థి ఎన్నిక కావడం ఎలా సాధ్యం? అని ఆయన ప్రశ్నించారు

తను ఈ విషయంలో పార్టీనాయకులను సంప్రదించలేదన్న ఆరోపణను పసాపించి. ఆ సమయంలో పరిణామాలు ధీలోఉన్న తమ పార్టీ నాయకులందరికీ తెలుసని. ఒక్కరు కూడా దానిని వ్యతిరేకించలేదని శ్రీ మురహరి చెప్పారు

ప్రతిపాదనను అంగీకరించేందుకు ఈ నెల 15 వరకు వేచిచూడవలసిందిగా ఢిల్లీలో లేని ఒక నాయకుడు పార్టీ సహాయ కార్యదర్శి ద్వారా సందేశంపంపారని ఆయన వెలిడించారు

నామినేషన్లు దాఖలు చేయడానికి ఈ నెల 12వదేదీ చివరిరోజుఅనీ ఏమైనాసరే తాను ఇందుపై డెడ్‌గా వ్యవహరించడానికి నిర్ణయించుకున్నానని తాను పార్టీ సహాయ కార్యదర్శికి తెలియజేసినట్టు ఆయన తెలిపారు

ఈనెల 13న తేదీన శ్రీ మురహరి రాజ్యసభ ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు ఆసమయంలో సభలోని సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ ఎస్ ఎం పాహి ప్రసంగిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మురహరి సోషలిస్టు పార్టీకి రాజీనామా చేసినట్టు సందేహం వ్యక్తంచేసారు కాంగ్రెస్ సభ్యులు దీనిని తిరస్కరించారు శ్రీ షాహి అలీ పాయ ముతో తమ పార్టీ ఏకీభవించదని సోషలిస్టు పార్టీకి చెందిన మరో సభ్యుడు శ్రీ కె. చంద్రశేఖరన్ అన్నారు)

నోట్‌బుక్‌ల ఉత్పత్తికి కాగితం కొరత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19

ఎక్సర్‌సైజ్ కాపీలు (నోట్‌బుక్‌లు) తయారుచేయడానికై రాష్ట్రంలోని కాగితం పరిశ్రమలు తమకు కాగితం సరఫరా చేయడం లేదని అధికారుల పూర్వకంగా మొన్న బయటపెట్టారు

రాష్ట్రంలోని కాగితంమిల్లులు ఉత్పత్తి చేసే కాగితాన్ని కొంతభాగం ఎక్సర్‌సైజ్ కాపీలు తయారుచేసేవారికై ప్రభుత్వం పతి కంటాలని ఆంధ్రప్రదేశ్ ఎక్సర్‌సైజ్ కాపీల ఉత్పత్తిదారుల సంఘం కోరినదని ఈ సంఘ అధ్యక్షులు నారాయణరావు గుప్తా నిన్న ఒక ప్రకటనలో నోట్‌బుక్‌లు ఉత్పత్తిచేసేవారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు కాగితం కరువువల్ల విద్యార్థులకానికి తగిన విధంగా కాపీలను సరఫరా చేయలేక పోతున్నామని ఆయన తలిపారు

ఎక్సర్‌సైజ్ కాపీలు తయారుచేసేవారికి 56 గ్రాముల కిమ్‌వోవ్ పేపర్ కావాలి ఈ కాగితం తగినంతగా దొరకనందువల ఈ కాపీలు తయారుచేసేవారు దాదాపు రెండు వందలమంది ఎక్కువ ధరకు ఇతరత్రా కాగితాన్ని కొనుక్కోవలసి వస్తున్నది ఈ కారణాన నోట్‌బుక్‌ల ధరలను కూడా పెంచవలసివస్తున్నది

విద్యుచ్ఛక్తి సామగ్రి, కార్పొరేషన్ కార్మికుల మధ్య ఘర్షణ

హైదరాబాద్ ఏప్రిల్ 19

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటు కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఇరువర్గాల కార్మికుల మధ్య కొట్లాటపలితంగా యీనెల 11వ తేదీనుండి ఉద్రిక్తపరిస్థితి ఏర్పడింది మేనేజిమెంటు లేఆఫ్ చేయడంవల్ల యీ కొట్లాట ప్రారంభమైంది

ప్రభుత్వం నుంచి తమ సామగ్రికి ఆర్డరు రావడంలేదనే నెపంపై మేనేజిమెంటు లేఆఫ్ చేసింది

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సామగ్రి కార్పొరేషన్‌లో ఇరువర్గాల మధ్య కొట్లాట సందర్భంగా పోలీసులు అశ్రుధారాలు ప్రయోగించినట్లు ఐ ఎన్ టి యు సి రాష్ట్రశాఖ కార్యదర్శి పోలీసు అధికారులకు నివేదిక సమర్పించారు.

29న నగరంలో 'రామలీల' బ్యాలే ప్రదర్శన

హైదరాబాద్ ఏప్రిల్ 19

న్యూఢిల్లీలోని భారతీయ కళా కేంద్రం వారు ఈనెల 29న ఇక్కడ లేడీ హైదరీ కళా ఆవరణలో ప్రపంచ ప్రఖ్యాత 'రామలీల' బ్యాలెను ప్రదర్శిస్తారు

తమసంస్థ సహాయార్థమై దీనిని ఏర్పాటు చేసినట్టు సాంకేతిక సెన్సార్స్ సర్టిఫికేట్ అధ్యక్షుడు శ్రీ టి ఎ పి శాండిల్య ఒక ప్రకటనలో తెలిపారు



నవజీవన నవ్యోత్సాహాన్ని పొందుటకు

డాక్టర్ ఎమ్ఐ చౌదరి (గవర్నమెంట్ రిటైర్డ్) తో

సంప్రదించండి:

సంప్రతింపు సమయాలు ఉ 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్‌టాకీస్ ఎదుట, జాంబాగ్‌రోడ్ హైదరాబాద్

మేము డబ్బు ఇచ్చి మీకు సాయపడగలము

లక్ష్యసాధనకై నిర్విరామంగా శ్రమించే స్వీయకృషీవలురకు మేము సహాయంచేయడానికి సిద్ధంగావున్నాము. మీరు సాంకేతిక నిపుణులు కావచ్చు లేదా హస్తకళాద్రష్టులు కావచ్చు. మీ సొంత వ్యాపారాన్ని ప్రారంభించడానికేమి లేదా ఇప్పుడున్న వ్యాపారాన్ని వృద్ధిచేసుకోడానికేమి మా ఆర్థిక సహాయంపైమీరు ఆధారపడవచ్చు. రైతులకు, ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లకు, చిన్న పరిశ్రమలదారులకు, ఇంకా ఇలాంటివారికి అప్పులద్వారా సహాయంచేసే కార్యక్రమంకలదు. మాకుగల వివిధ రకాల అప్పుల స్కీములను ఆసరాగా తీసుకొని మీ వృత్తి వ్యాపారాలను వృద్ధిచేసుకోడానికి ప్రయత్నించండి.

మీకు సమీపంలోగల మా బ్యాంకి బ్రాంచితో సంప్రతించండి.



హెడ్ ఆఫీసు: కలకత్తా

పంచవర్షప్రణాళికలో ఐదు అమెరికన్ యుద్ధ నౌకల దగ్గం

45 విమానాలను కూల్చివేసినట్టు హానోయ్ ప్రకటన

హాంకాంగ్ ఏప్రిల్ 19 (రాయిటర్)

ఉత్తర వియత్నామ్ బలాలు జరిపిన దాడులలో ఐదు అమెరికన్ యుద్ధ నౌకలు దగ్ధమైనట్టు హానోయ్ రేడియో తెలిపినది

పైపాంగ్‌లోని సైనికులూ ప్రజలూ కలసి గత ఆదివారంనాడు దాడి జరిపి ఒక యుద్ధ నౌకను దగ్ధంచేసారు. తూర్పుమహా సముద్రంలో మొన్న ఒక యుద్ధ నౌకను, మరో చోట మూడు నౌకలనూ దగ్ధం చేశారని హానోయ్ రేడియో తెలిపినది

గత ఆదివారంనాడు పైపాంగ్‌పై జరిగిన దాడివల 47 మంది మృతి చెందారనీ, 101 మంది గాయపడ్డారనీ అమెరికన్ యుద్ధ నేరాల విచారణ కమిషన్ తెలిపినట్టు ఎ ఎఫ్.పి. విలేకరి జాసన్నారు

ఈనెల 6వ తేదీనుండి మొత్తం 45 అమెరికన్ యుద్ధ విమానాలను కూల్చివేసినట్టు ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

చర్చలకు లియార్డ్ నిరాకరణ

జనీవ్గన్: దక్షిణవియత్నామ్‌పై దాడి ఇకా కొనసాగుతున్నదనీ అటువంటి సమయంలో ఉత్తరవియత్నామ్‌తో చర్చలు జరపడమంటే అంతకంటె బాధ్యతారహితమైన పని మరొకటి ఉండదనీ అమెరికా రక్షణమంత్రి లియార్ నిన్న చెప్పారు.

ఒప్పందాలన్నిటినీ ఉత్తర వియత్నామ్ పరుత్వమే ఉల్లంఘించినట్టు కూడా ఆయన ఆరోపించారు.

నిరసన ప్రదర్శనలు

న్యూయార్క్: ఉత్తర వియత్నామ్‌పై తిరిగి బాంబులవరం కురిపించడంవల్ల నిరసనగా ఒక వెల్లువవలె అమెరికాలో వలు చోట్ల విద్యార్థుల ప్రదర్శనలు జరిగాయి

పచ్చేనెల ముస్లిమ్‌లీగ్‌కు కొత్త అధ్యక్షుని ఎన్నిక

మద్రాస్ ఏప్రిల్ 19 (పిటిఐ)

ఈ నెల 6వ తేదీన మృతి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ స్థానానికి కొత్త అధ్యక్షుని ఎన్నుకొనే నిమిత్తం వచ్చేనెల 18టి 14వ తేదీలలో ముస్లిమ్‌లీగ్ వర్కింగ్‌కమిటీ ఇక్కడ సమావేశం కానున్నది

అధ్యక్షుని ఎన్నికకు సంబంధించి లీగ్ వరాలలో కేరళశాఖ అధ్యక్షుడు తంగల్ విద్యామంత్రి మహమ్మద్‌కోయా పార్లమెంటు సభ్యుడు. లీగ్ ప్రధాన కార్యదర్శి అయిన ఇబ్రాహిమ్‌సులేమాన్ సమత్ పేరు వినివినున్నాయి.

పరిశ్రమల లాభాలలో కార్మికులకు వాటా

యాజమాన్య వర్గాలకు మంత్రి అంజయ్య సూచన

హైదరాబాద్ ఏప్రిల్ 19

రామగుండంలోని గోదావరి ఖని వద్ద అఖిల భారత బొగ్గుగనుల కార్మిక సంఘాల సమాఖ్య వార్షిక సమావేశం ఇటీవల జరిగింది.

కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం సభను ప్రారంభించారు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య ప్రధానఅతిథిగా హాజరైనారు ఢిల్లీ ఐ. ఎన్ టి యు. సి అధ్యక్షుడు ఎస్ నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు ఉద్యోగ పరిస్థితులు వేతనాల స్కేల్సు ఇతర చట్టబద్ధమైన వ్యవహారాలలో మేనేజిమెంటు కార్మికులకు న్యాయం చేయాలని కేంద్ర మంత్రి అన్నారు.

బొగ్గుగనులో పనిచేసేవారు సమాజంలో భాగమనీ, వారిని గౌరవంగా చూడాలనీ, బొగ్గుగనుల చట్టాన్ని ఉల్లంఘించే మేనేజిమెంట్లపై చర్య తీసికోగలమని కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య అన్నారు జోనన్ చటాన్ని వెంటనే అమలు చేయాలన్నారు మేనేజిమెంటు రోగాలాన జీవిత గడవడానికి జీతాలన్ని లాభాలు సంపాదిస్తున్నా నష్టం వస్తున్నదనే మిషతో కార్మికుల ఉద్యోగ పరిస్థితిని మెరుగు పరచడానికి వారికి ద్రవ్యసహాయం చేయడానికి ముందుకురావటంలేదన్నారు శ్రీమతి గాంధి నాయకత్వాన దేశంలో వస్తున్న విప్లవ మార్పులను గురించి, మేనేజిమెంటుతమ శ్రేయస్సు దృష్ట్యా తమ ధోరణి మార్చుకోవాలని శ్రీ అంజయ్య సలహా ఇచ్చారు లాభాలలో కార్మికులకు వాటా యిచ్చి పరిశ్రమలో శాంతి నెలకొనేటట్టు చూడాలన్నారు

శ్రీ సత్యనారాయణరెడ్డి తన అధ్యక్షోపన్యాసంలో కార్మికుల రక్షణ విషయంలో మేనేజిమెంట్లు శ్రద్ధ వహించాలన్నారు ఐ ఎన్ టి యు సి ప్రముఖ నాయకులు కాంతిమతీ, శ్రీ రామానుజం, శ్రీ మాల్యా మున్నగువారు ప్రసంగించారు

బ్రిటిష్ సైనికులు చంపిన ఐరిష్ కమాండర్ మకన్‌కుఅంత్యక్రియలు

బెల్‌ఫాస్ట్, ఏప్రిల్ 19 (ఎ పి)

బ్రిటిష్ సైనికులు చంపివేసిన ఐరిష్‌రిపబ్లిక్ సైన్యానికి చెందిన కమాండర్ జోసెఫ్ మకన్‌కు నిన్న అంత్యక్రియలు జరిగాయి ఈ అంత్యక్రియల సందర్భంగా జరిగిన ఊరేగింపులో సుమారు 10 వేల మంది పాల్గొన్నారు

మకన్ ఐరిష్ రిపబ్లిక్ సైన్యంలోని ఫస్ట్‌బెల్‌ఫాస్ట్ బ్రిగేడ్ కమాండర్ ఐరిష్ రిపబ్లిక్ సైన్యం ప్రస్తుతం నిషేధంలో ఉన్నది

బ్రిటిష్ పారాటూ 9వరు గత శనివారంనాడు మకన్‌ను కాల్చివేసిన దరిమిలా ఐరిష్ రిపబ్లిక్ సైన్యానికి బ్రిటిష్ సైనికులకు జరిగిన సంఘర్షణలలో నలుగురు మృతి చెందారు 20 మంది గాయపడినారు

ఐరిష్ రిపబ్లిక్ సైన్యం ప్రధానాధికారి కర్నల్ గోల్డింగ్‌తో సహా అనేక మంది ముఖ్యులు నిన్నటి ఊరేగింపులో పాల్గొన్నారు కాని బ్రిటిష్ సైనికులు వారి అరెస్టుకు యత్నించలేదు

బ్రిటిష్ సైనిక

పాఠకుల్లో అవగాహన లోపించడం పట్ల పుట్టపర్తి విచారం

(ఆంధ్రభూమి విలేకరి)

అనంతపురం, ఏప్రిల్ 19

సుప్రసిద్ధ కవి, పండితుడు, బహుభాషావేత్త, బహు గ్రంథకర్త అయిన శ్రీ పుట్టపర్తి నారాయణాచార్లకు ప్రత్యేకత్వము "పద్మశ్రీ" బిరుదు ప్రదానం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని అనంతపురములో శ్రీ పుట్టపర్తికి ఈనెల 14వ తేదిన మనస్సన్మానం చేశారు. సన్మాన సంఘానికి శ్రీ ఎన్.వి యన్ శర్మ అధ్యక్షులు

శ్రీ యన్. వి. యన్. శర్మ పుట్టపర్తి నారాయణాచార్లకు స్వాగతం చెప్పారు సభకు జిలా కలెక్టరు శ్రీ ఆర్ వి కృష్ణన్ అధ్యక్షత వహించారు శ్రీ నారాయణాచార్యులు బహుభాషా కోవిదుడని మహా కవి యని ప్రశంసించారు

